ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
వనపర్తి
జిల్లా వార్తలు
గురువారం 25 ఏప్రిల్ 2024
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 42.3 । కనిష్ఠం : 27.0

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

కృష్ణ, ఏప్రిల్ 24 : రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలో బుధవారం చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హిందూపూర్ గ్రామానికి చెందిన మంగలి రఘు(30) బుధవారం సాయంత్రం గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తండ్రి శరణప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సతీష్ తెలిపారు.

మొదటి సంవత్సరం ఫలితాల వివరాలు

జిల్లా	ఉమ్మడి జిల్లాలో స్థానం	రాష్ట్రంలో స్థానం	హాజరైన విద్యార్థులు	పాసైన విద్యార్థులు	పాస్ శాతం
మహబూబ్‌నగర్	1	20	8,962	4,834	53.48
జోగుళాంబ గద్వాల	2	21	3,257	1,742	53.48
వనపర్తి	3	23	5,458	2,881	52.78
నాగర్‌కర్నూల్	4	33	5,363	2,444	45.57
నారాయణపేట	5	34	3,781	1,675	44.03



ఎంపీసీలో 976 మార్కులు సాధించిన మహబూబ్‌నగర్ అర్బన్ కేజీబీవీ విద్యార్థిని అరుణను అభినందిస్తున్న సెక్టోరియల్ అధికారి బాలుయాదవ్, డీఈవో రవీందర్

బాలికలదే పైచేయి

- ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో వనపర్తి జిల్లా రాష్ట్రంలో 23వ స్థానం
- ద్వితీయ సంవత్సరంలో 20వ స్థానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో గతం కంటే పాలమూరు జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మార్చిలో జరిగిన పరీక్షల ఫలితాలను ఇంటర్ బోర్డు అధికారులు బుధవారం విడుదల చేశారు. ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు మెరుగైన ఫలితాలు రాగా.. ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఉమ్మడి జిల్లాలో మొదటి ఏడాది జనరల్ విభాగం ఫలితాల్లో పాలమూరు జిల్లా మొదటి స్థానం(రాష్ట్రంలో 20వ స్థానం)లో నిలువగా, నారాయణపేట జిల్లా(రాష్ట్రంలో 34వ స్థానం) చివరి స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో వనపర్తి జిల్లా మొదటి స్థానం(రాష్ట్రంలో 20 స్థానం)లో నిలువగా, ఇక్కడా నారాయణపేట చివరి స్థానానికి(రాష్ట్రంలో 34వ స్థానం) పరిమితమైంది. ఒకేషనల్‌లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చాయి.

ఫలితాల్లో పాలమూరు విద్యార్థుల ప్రతిభ

ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థాయి ర్యాంకులు సాధించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థి ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించారు. రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించారు. ద్వితీయ ఏడాది ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో కూడా పలువరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు తెచ్చుకున్నారు.

సత్తాచాటిన కేజీబీవీ విద్యార్థులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినులు ఫలితాల్లో సత్తా చాటారు. మహబూబ్‌నగర్ అర్బన్ కేజీబీవీలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అరుణ 1,000 మార్కులకు గాను 976 మార్కులు సాధించింది. బైపీసీ విభాగంలో లావణ్య 974 మార్కులు తెచ్చుకుంది. మూసాపేట విద్యార్థిని అరుణ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1,000 మార్కులకు 976 మార్కులు, ఎంపీసీ మొదటి సంవత్సరంలో పి.మయూరి 470 మార్కులకు 462, నవాబ్‌పేట విద్యార్థిని కె.సరిత బైపీసీ 440కి 432 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సీఎంవో బైకాని బాలుయాదవ్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ గోవర్ధన్‌ల అభినందించారు.

ద్వితీయ సంవత్సరం ఫలితాల వివరాలు

జిల్లా	ఉమ్మడి జిల్లాలో స్థానం	రాష్ట్రంలో స్థానం	హాజరైన విద్యార్థులు	పాసైన విద్యార్థులు	పాస్ శాతం
వనపర్తి	1	20	4,888	3,165	64.75
మహబూబ్‌నగర్	2	22	7,909	5,078	64.21
జోగుళాంబ గద్వాల	3	23	2,948	1,852	62.82
నాగర్‌కర్నూల్	4	32	4,941	2,918	59.32
నారాయణపేట	5	34	3,386	1,822	53.81

బలి పశువులను చేస్తారు

- డీకే అరుణకు ఓటేస్తే జరిగేది అదే..
- కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి



కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో పూజలు చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24: బీజేపీకి, డీకే అరుణకు ఓటేస్తే ప్రజలను బలిపశువులను చేస్తారు తప్ప.. ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయరని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. అరుణ తన స్వార్థ రాజకీయాల కోసం ఈ ప్రాంతాన్ని అంగట్లో సరుకు వలె అమ్మేస్తుంది తప్ప.. ఈ ప్రాంతానికి ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. నిజంగా ఆమెకు ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే నరేంద్రమోదీతో 'పాలమూరు రంగారెడ్డి'కి జాతీయ హోదా తెచ్చేదన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన బూత్‌ల అధ్యక్షుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. పదేళ్ల రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించిన బీఆర్ఎస్, బీజేపీలు ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి, ఇప్పుడు మళ్లీ గ్రామాలకు వెళ్లి తమకు ఓట్లు వేయాలని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. డీకే అరుణ పేరుకే జాతీయ ఉపాధ్యక్షురాలన్నారు. సిద్ధాంతాలపై నిబద్ధత, ఈ ప్రాంతం పట్ల మమకారం ఉండదని దుయ్యబట్టారు. స్వార్థ ప్రయోజనాలు, అక్రమ సంపాదనే వారి లక్ష్యమని, అలాంటి వ్యక్తులు అభివృద్ధి చేస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. అక్రమాలు, దోపిడీలు, అనైతిక వ్యాపారాలు చేసేందుకు గద్వాల, మక్తల్‌లలో పోటీ చేసి బలహీన వర్గాలను ఓడించేందుకు కుట్రలు చేశారని, సొంత పార్టీకే వ్యతిరేకంగా పని చేసిన ఆమె.. ఇప్పుడు గ్రామాలలో తిరుగుతూ ఓట్లు అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసే అవకాశం ఆనాడు బూర్గుల రామక్రిష్ణారావు, ఇప్పుడు రేవంత్‌రెడ్డికి లభించిందన్నారు. ఇలాంటి తరుణంలో జిల్లా అభివృద్ధిని కాంక్షించేవాళ్లు పాలమూరు పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆయనకు బహుమతిగా ఇస్తే.. మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. తనను గెలిపిస్తే మీ సేవకుడిలా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, హర్షవర్ధన్‌రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డి, జహీర్‌అక్తర్ పాల్గొన్నారు.

కేంద్ర కార్యాలయం ప్రారంభం

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేల సమక్షంలో మున్నూరు రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌గౌడ్, సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, హర్షవర్ధన్‌రెడ్డి, సీజే బెనహర్, లక్ష్మణ్‌యాదవ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోదీ పథకాలతో..
4 లక్షల మందికి లబ్ధి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24: ప్రధాన మంత్రి మోదీ ప్రవేశపెట్టిన పథకాల వల్ల పార్లమెంట్ పరిధిలో నాలుగు లక్షల మందికి ప్రయోజనం చేకూరిందని, ఎన్నికల ప్రచారంలో వారందరినీ కలిసి మద్దతు కోరతామని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. బుధవారం ఆమె పాలమూరులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రిగా మోదీ మళ్లీ ఉండాలని, పాలమూరులో బీజేపీ ఎంపీగా గెలిస్తే జాతీయ రహదారులు, రైల్వే లైన్‌లు, సైనిక్ స్కూళ్లు, రుణాలు వస్తాయన్నారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఆయన చేయాల్సిన పనులు ఆయన చేయాలని, కేంద్రం నుంచి వచ్చే నిధులు, అమలయ్యే ప్రతీ పథకం ప్రజలకు చేరే బాధ్యత తాను తీసుకుంటున్నానని చెప్పారు. ఎన్నికల ముందు ముదిరాజ్‌ల ఓట్ల కోసం వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తానని ముఖ్యమంత్రి వారిని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇదివరకు ఇచ్చిన జాబితాలో ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రాహుల్ ప్రధాని కావాలని అన్నట్లుగానే, కాంగ్రెస్‌కు 14 స్థానాలు వస్తే ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తానని చెబుతున్నారన్నారు. దీన్ని బట్టి చూస్తే ఆరు గ్యారెంటీలు అమలుకావని, ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇవ్వరని స్పష్టం అవుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాను ఎంతో అభివృద్ధి చేసి, ఎన్నో పోరాటాలు చేసిన తాను ఎంపీగా పోటీ చేస్తుంటే ఓర్వకుండా, తనను ఓడించేందుకు ఎన్నో కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళపై ఇంతమందితో దాడి చేయిస్తారా? అని ప్రశ్నించారు. పదవులు, పోస్టులను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా సంపాదించిన వాళ్లు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను గెలిస్తే సీఎం పదవికి ఇబ్బంది ఎందుకుంటుందని ప్రశ్నించారు. డీకే అరుణ గెలిస్తే తాను ఓడిపోతానని, తన పదవి పోతుందని అబద్ధాలు చెప్పడం మానుకోవాలని సూచించారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పాండుంగారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, బురుజు రాజేందర్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి ఓటర్ స్లిప్పులు అందజేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్‌పవార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఏప్రిల్ 24: లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించారు. హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ సహా పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్‌లను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని , లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, ఆర్డీవో పద్మావతి ఇతర నోడల్ అధికారులు , తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి ఓటర్ స్లిప్పులు పంపిణీ

ఈనెల 25 నుంచి ఇంటింటికి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ వెల్లడించారు. బుధవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో రాజకీయ ప్రతినిధులతో ఓటర్ స్లిప్పుల పంపిణీ గురించి సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అందరూ నియమ , నిబంధనలు పాటించి సహకరించాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి, ఫిషరీస్ అధికారి ముత్యాలప్ప, బీజేపీ ప్రతినిధి ప్రవీణ్, బీఆర్ఎస్ ప్రతినిధి జమీల్, కాంగ్రెస్ ప్రతినిధి వేణచారి పాల్గొన్నారు.

వెళ్లొస్తాం లింగమయ్యా..

- ముగిసిన సలేశ్వరం జాతర ఉత్సవాలు
- గత ఏడాది కంటే తగ్గిన భక్తులు

అచ్చంపేట, ఏప్రిల్ 24: నల్లమల అభయారణ్యంలో వెలిసిన సలేశ్వరం లింగమయ్య ఉత్సవాల్లో భాగంగా పౌర్ణమి రోజు మంగళవారం స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తరలొచ్చారు. పౌర్ణమిన స్వామిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు కలిగి, కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకే పండు వెన్నెల్లో కట్టెలు చేత పట్టుకొని కొండలు ఎక్కుతూ, లోయలు దిగుతూ స్వామిని దర్శనం చేసుకున్నారు. అయితే గతేడాది కంటే ఈ సారి భక్తుల సంఖ్య తగ్గింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. ఈ మూడు రోజుల్లో దాదాపు 80 వేల మంది భక్తులు సలేశ్వరానికి వచ్చారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ సలేశ్వరం క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడిపింది. గత ఏడాది అచ్చంపేట ఆర్టీసీ డిపో నుంచి రోజుకు 23 బస్సుల ద్వారా 69 ట్రిప్పులు నడిపేతే.. ఈ ఏడాది అవే 23 బస్సుల ద్వారా మూడు రోజుల్లో 36 ట్రిప్పులు నడిపించారు. పౌర్ణమి రోజు మంగళవారం, చివరి రోజు బుధవారం భక్తులు తక్కువగా రావడంతో దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగలేదు. ఉత్సవాలు బుధవారం ముగియడంతో భక్తులు పోయొస్తాం లింగమయ్య అంటూ వెనుదిరిగారు. ఈ నెల 22వ తేదీన ప్రారంభమైన జాతర 24తో ముగిసింది. దక్షిణ అమరనాథ్ యాత్రగా పిలుస్తున్న ఈ సలేశ్వరం క్షేత్రంలో ఏర్పాట్లు అంతంత మాత్రంగా ఉండటం, గడిచిన రెండేళ్లుగా ఉత్సవాల సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలతో ఈ సారి భక్తుల సంఖ్య తగ్గింది. అధిక ఉష్ణోగ్రతలు, మరోవైపు ఏడాదిలో తొమ్మిది నెలలు లింగమయ్య దర్శనం కోసం ఆటవీ శాఖ ప్రయత్నాలు చేస్తుండటం కూడా భక్తుల సంఖ్య తగ్గడానికి కారణాలుగా తెలుస్తోంది.



స్వామికి మొక్కుతున్న భక్తురాలు

యువతి అదృశ్యం, కేసు నమోదు

వెల్దండ, ఏప్రిల్ 24 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(19) అదృశ్యమైంది. యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై అనుమానం ఉందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

నేడు గుజరాత్ సీఎం రాక

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర బాయిపాటిల్ గురువారం నాగర్‌కర్నూల్‌కు రానున్నారు. భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా జిల్లా కేంద్రంలో ఆయన రోడ్‌షో నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2:30 గంటలకు హెలికాప్టర్‌లో గుజరాత్ ముఖ్యమంత్రి నాగర్‌కర్నూల్‌కు చేరుకుంటారు. వెలమ సంఘం కల్యాణ మంటపం పక్కన హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. అక్కడి నుంచి కారులో బస్‌డిపో వరకు చేరుకోనున్న ఆయన నాగర్‌కర్నూల్ పట్టణంలో దాదాపు కిలో మీటరున్నర వరకు రోడ్‌షో నిర్వహిస్తారు. బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ ఈ సందర్భంగా మరో సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయనున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని నిర్ణయించారు.

తనిఖీల్లో నగదు పట్టివేత



ఉండవల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టుకున్న నగదుతో పోలీసులు

గద్వాల క్రైం, ఏప్రిల్ 24 : లోక్‌సభ ఎన్నికల కోడ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో, సరిహద్దు చెక్‌పోస్టుల్లో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీల్లో బుధవారం రూ.6,76,920 నగదును సీజ్‌చేసి జిల్లా గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి అప్పగించినట్లు ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఆమె తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని ఉండవల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో ఐదుగురు వ్యక్తుల నుంచి రూ.3,97,420 నగదు, అయిజ మండలం వెంకటాపురం స్టేజీలో నిర్వహించిన తనిఖీలో రూ.95 వేలు, మానవపాడు మండలంలో నిర్వహించిన తనిఖీల్లో రూ.70 వేలు, కేటీదొడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందిన్నె చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో ఒకరి వద్ద రూ.1,14,500తో మొత్తం రూ.6,76,920 నగదును పట్టుకొని జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి అప్పగించినట్లు ఎస్పీ వివరించారు.

జాతీయ రహదారిపై...

రాజాపూర్/బాలానగర్: మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామ శివారు జాతీయ రహదారి-44పై ఏర్పాటుచేసిన చెక్ పోస్టు వద్ద బుధవారం చేపట్టిన వాహనాల తనిఖీలో రూ.77 వేలు పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. హైదరాబాద్ నుంచి చిత్తూరుకు వెళ్తున్న ధనుంజయ అనే వ్యక్తి నుంచి ఈ నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా, బాలానగర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద బుధవారం చేపట్టిన వాహనాల తనిఖీలో రూ.65 వేలు పట్టుకున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు. వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం రామన్‌పాడు గ్రామానికి చెందిన నరసింహ వద్ద పట్టుపడిందని చెప్పారు.

వాగ్దేవి విద్యార్థుల దూకుడు



విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో, వాగ్దేవి కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో దూకుడు ప్రదర్శించారు. ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో అద్భుత ఫలితాలు సాధించి తమకు ఎవరూ సాటిలేరని రుజువు చేశారు. రెండవ ఏడాది బైపీసీ విభాగంలో మునావర్ ఫాతిమా 992 మార్కులు, జూనియర్ బైపీసీ విభాగంలో సఫూరా 438, జూనియర్ ఎంపీసీ విభాగంలో రేవంత్‌రెడ్డి, ముజామిల్ 466 మార్కులు, ఇర్ఫాన్, నవనీత్‌కుమార్‌గౌడ్ 465 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ముందు బాణాసంచా కాల్చి సంబురాలు చేశారు. అనతరం కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని, ఒత్తిడికి లోనుకాకుండా చదివితే అనుకున్న లక్ష్యం కష్టమేమీ కాదన్నారు. అనంతరం డీఐఈవో శ్రీధర్‌సుమన్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగ్దేవి కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. కార్యక్రమంలో డీఐఈవో కార్యాలయం సూపరింటెండెంట్ సందీప్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటీ, నీట్ అకాడమీ ఇన్‌చార్జి పావనిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రద్ధ జయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 24 : జిల్లా కేంద్రంలోని శ్రద్ధ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జయభేరి మోగించారు. మొదటి ఏడాది ఎంపీసీ విభాగంలో హఫ్సనాజ్‌నిన్ 460, శ్రీనివాస్‌రెడ్డి 452, బైపీసీ విభాగంలో స్వర్ణకుమారి 440 మార్కులకు గాను 430 మార్కులు, హినబేగం 429, సీఈసీ విభాగంలో సానియాఅంజుమ్ 500 మార్కులకు గాను 485, శ్రీహిత 484, ఎంఈసీలో సౌమ్యశ్రీ 477 మార్కులు సాధించారు. ద్వితీయ ఏడాది విభాగంలో బైపీసీలో నిమ్రాఅంజుమ్ 988, సిమ్రోజ్ ఫాతిమా 981, ఎంపీసీలో నందకిషోర్ 979, అక్షిత 978 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేష్, ఆరీఫ్ తదితరులు అభినందించారు.

జలజం విద్యార్థుల విజయభేరి



విద్యార్థులనుఅభినందిస్తున్న డైరెక్టర్ రమేష్‌గౌడ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని జలజం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల డైరెక్టర్ ఎస్.రమేష్‌గౌడ్, ప్రిన్సిపాల్ ఎండి.షకీల్‌లు అభినందించారు. ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ విభాగంలో ప్రథమ, ద్వితీయ ఏడాది విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఎంఈసీ ద్వితీయ ఏడాదిలో సోనాల్ కంకణి వెయ్యి మార్కులకు గాను 975 మార్కులు, కల్పన 968, సీఈసీ విభాగంలో షమిత వెయ్యి మార్కులకు గాను 946 మార్కులు, విజయ్ 944 మార్కులు, జూనియర్ విభాగంలో ఎంఈసీలో 500 మార్కులకు గాను వినయ్ 491, మనోజ్‌కుమార్ 490, సీఈసీ విభాగంలో వేదికబంగ్ 476 మార్కులు, హెచ్‌ఈసీ విభాగంలో లక్ష్మిబాయి 500 మార్కులకు గాను 459 మార్కులు సాధించి సత్తా చాటారు.

రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన సీవీ రామన్ విద్యార్థులు



రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సీవీ రామన్ కళాశాల యజమాన్య సభ్యులు

వనపర్తి రూరల్, ఏప్రిల్ 24 : ఐపీఈ 2024 ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో సీవీ రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో రాష్ట్రస్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో లావణ్య 988, జశ్వంత్ 985, ప్రణీత 984, సాయి తేజ 984, పావని 983,శివతేజ 981, భీష్మ 981, నిఖిత 980, ఉమేష్ యాదవ్ 980, శ్రీకాంత్ 980, సోనియా బేగం 980, బైపీసీలో రాజు 972, రేణుక 957, దీన 951, ఎంఈసీలో గోవర్ధన్ 975, రిషిక గౌడ్ 973, సీఈసీలో రేష్మ 949, మదన్ గోపాల్ 940, మొదటి సంవత్సరం ఎంపీసీలో అంజలి 467, సాయి పావని 467, అక్షిత 467, విశ్వతేజ 467, తులసి 467, చాతుర్య 466, సాయి జ్యోత్స్న 466, సరిత 466, అనిల్ 466, చరణ్ తేజ 466, కౌశిక్ రామ్ 466, సంధ్య 466, తరిష్ 466, అలేఖ్య 465, ఆసియా 465, క విత 465, బైపీసీలో శ్వేత 433 , నవ్య 430, లోకేష్ నాయక్ 425, నందిని 424 , అంజలి 421, ఎం ఈసీలో లక్ష్మి నారాయణ 374, సీఈసీలో వెంకట్ 489, రాష్ట్రస్థాయి మార్కులతో పాటు ఉత్తమ ఫలితా లు సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన సభ్యులు కరస్పాండెంట్ వీరయ్య డైరెక్టర్లు వెంకటే శ్వర్లు కుమారస్వామి ప్రిన్సిపల్ జీఎస్ఎస్ ప్రకాష్ మల్లికార్జున్, సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, జమీర్, అహ్మద్ ఖాన్, వెంకటేశ్వర్ రెడ్డి, వినయ్‌కుమార్, శేఖర్ గౌడ్, రవికుమార్, రఘుపతి రెడ్డి, చంద్రశేఖర్, శ్రీధర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

జాగృతి కళాశాల విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న జాగృతి యాజమాన్యం

వనపర్తి రూరల్, ఏప్రిల్ 24 : ఐపీఈ-2024 ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు ఉమ్మడి జిల్లాస్థాయి ర్యాంకులు సాధించి జాగృతి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో నిఖిత 991, ఎంపీసీలో అంజలి 988, సానియా ఖాన్ 987, అక్షిత 987, మానస 985, రాహుల్ 984, సీఈసీలో మేఘన 931 మార్కులతో రాష్ట్ర స్థాయిలో విజయ ఢంకా మోగించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మేఘన, భవ్య, చరిత 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించారు. ప్రవళిక 465, హరికృష్ణ 464, శ్వేత 463, కృష్ణ 463, భవ్యశ్రీ 462, నర్మద 462, వీరేంద్రచారి 462, ధానేశ్వరి 462 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. బైపీసీలో లక్ష్మి 434, శిల్ప 431, జ్ఞానేశ్వరి 430, సీఈసీలో సుమంత్ 462, సూర్య 458 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లుగా నిలిచారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అంబటి వినోద్‌కుమార్, యజమాన్య సభ్యులు భాస్కర్, శ్యాం కుమార్, సత్యనారాయణ పూలబొకెలు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధిస్తు ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని పేర్కొన్నారు.

రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

వనపర్తి రూరల్, ఏప్రిల్ 24 : ఐపీఈ-2024 ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రావూస్ విద్యార్థులు విజయకేతనం మోగించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో గాయత్రి 467, హర్షవర్ధన్ 467, మాధవి 464, పల్లవి 464, దర్శిత్‌యాదవ్ 462, హరిత 460, బైపీసీ విభాగంలో శ్రీను 437, భార్గవి 432, సీఈసీ విభాగంలో అఖిల 463, రవి 452, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కార్తీక్‌యాదవ్ 989, యాస్మిన్ 989, ఐషాబేగం 988, బైపీసీ విభాగంలో గాయత్రి 965, వెంకటేష్ 961, సీఈసీ విభాగంలో అఖిల 982 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రాంకుమార్, యజమాన్య సభ్యులు శ్రీనివాసులు, కె.శ్రీనివాసులు, రమేష్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, అధ్యాపక బృందం, కుటుంబ సభ్యులు అభినందిస్తు, కృతజ్ఞతలు తెలిపారు.

రిషి విద్యార్థుల జయకేతనం



విద్యార్థులతో కళాశాల ముఖ్య సలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ మొదటి, రెండవ ఏడాది పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగుర వేశారు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కళాశాలకు చెందిన రెండవ ఏడాది ఎంపీసీ విభాగానికి చెందిన వి.అమూల్య వెయ్యి మార్కులకు గాను 993 మార్కులు, ఎస్.సాకేత్‌సింగ్ 991 రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి అగ్ర భాగాన నిలిచారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్, ముఖ్య సలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరిబాబులు అభినందించారు. బైపీసీ సీనియర్ విభాగంలో అహ్మదున్నీసాబేగం వెయ్యి మార్కులకు గాను 989 మార్కులు, దానియానాజిష్ 987, కె.అనన్య 985, అంకితారెడ్డి 983, సుమేధా చంద్ర 982 మార్కులు సాధించారు. ప్రథమ ఏడాది ఎంపీసీ విభాగంలో విద్యార్థిని కె.విజ్ఞ 470 మార్కులకు గాను 468 మార్కులు, ఎం.వర్షిణి 468 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. బైపీసీ విభాగంలో తరుణ్‌సాయి, ఎ.భావన, కె.హిమబిందులు 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి సత్తా చాటారు. ద్వితీయ ఏడాది ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 76.7 శాతం, బైపీసీ విభాగంలో 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఏడాదిలో ఎంపీసీ విభాగంలో 66 శాతం, బైపీసీ విభాగంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

డాక్టర్ కావాలన్నదే నా లక్ష్యం : హిమబిందు



తల్లితండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి డాక్టర్ కావాలన్న లక్ష్యంతో చదువుతున్న. ఇంటర్ మొదటి ఏడాది ఫలితాల్లో 440 మార్కులకుగాను 438 మార్కులు సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. కష్టపడి చదివి వచ్చే ఏడాదిలో జరిగే నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధిస్తా. డాక్టర్‌గా స్థిరపడి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తా.

పేదలకు వైద్యం అందించాలన్నదే లక్ష్యం - దానియా నాజిష్



డాక్టర్‌గా స్థిరపడి పేదలకు వైద్యం అందించాలన్న లక్ష్యంతో చదువుతున్న. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివా. ఇంటర్‌లో 987 మార్కులు వచ్చాయి. నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధిస్తా.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ విద్యార్థుల జయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో శ్రీధర్‌సుమన్, కళాశాల గౌరవ సలహాదారులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో కళాశాలకు చెందిన ఏ.శివశంకర్ 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. ఈ ర్యాంకు పాలమూరు జిల్లాకు రావడం మొదటిసారి అని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఎంపీసీ విభాగం ఫలితాల్లో ఎస్.హన్సిక 468, యస్వంత్‌రెడ్డి 468, వై.రమేష్ 468 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో శ్రావ్య 440కి గాను 437, మంజు 436, జైన్‌బిన్‌మహ్మద్ 436, కిరణ్ 436 మార్కులు సాధించారు. అదేవిధంగా రెండవ ఏడాదిలో ఎంపీసీ విభాగంలో సాత్విక వెయ్యి మార్కులకు గాను 992, కావ్య 991, నమిత 990, లక్ష్మీప్రవళిక 990 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో చంద్రిక వెయ్యి మార్కులకు గాను 988, సౌందర్య 986 సాధించారు ఈ సందర్భంగా విద్యార్థులను డీఐఈవో శ్రీధర్‌సుమన్ అభినందించారు. అనంతరం విద్యార్థులను కళాశాల గౌరవ సలహాదారులు కె.మంజులాదేవి, వి.లక్ష్మారెడ్డి, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, కె.జనార్దన్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్‌రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతీ ఏడాది రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలన్నదే నా లక్ష్యం : శివశంకర్ విద్యార్థి



చిన్నప్పటినుంచి కష్టపడి చదివా. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలన్న లక్ష్యంతో చదువుతున్నా. నా తల్లి దండ్రులు వ్యవసాయం చేస్తు ఎంతో కష్టపడుతున్నారు. ఇంటర్మీడియట్‌లో కష్టపడి చదివి ఐఐటీలో మంచి ర్యాంకు సాధించి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరడాలని కసితో చదివా. కళాశాల యాజమాన్యం మంచి ప్రోత్సాహాన్ని అందించింది. మాది వనపర్తి జిల్లా బాలకిష్టాపూర్ గ్రామం. రాష్ట్ర స్థాయిలో ఇంటర్ మొదటి ఏడాదిలో మొదటి ర్యాంకు రావడం ఎంతో సంతోషంగా ఉంది.

ఇంజనీర్‌గా స్థిరపడాలన్నదే లక్ష్యం : ఎం.నమిత



ఇంజనీర్‌గా స్థిరపడి తల్లిదండ్రులకు, కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండలన్న లక్ష్యంతో చదివా. ఇందుకుతోడు కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల ప్రోత్సాహం కూడా ఎంతగానో ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడాలన్నదే నా లక్ష్యం. ఇంటర్‌లో 990 మార్కులు సాధించడం ఎంతో సంతోషంగా ఉంది.

స్టేట్ ర్యాంకులు సాధించిన స్కాలర్స్ కళాశాల విద్యార్థులు



స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పూలబొకేతో అభినందనలు తెలుపుతున్న స్కాలర్స్ కళాశాల యజమాన్య సభ్యులు

వనపర్తి రూరల్, ఏప్రిల్ 24 : ఐపీఈ-2024 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అన్ని గ్రూపుల్లో స్కాలర్స్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో యశశ్రీ 438 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. స్రవంతి 437, సుమయ్యా నాజనిన్ 437 స్టేట్ సెకండ్, షాహిస్తా తాహినియత్ 436, శిరీష 436 స్టేట్ థర్డ్, హన్సిక 435, సైబసబ్రీన్ 435, శిరీష 435 స్టేట్ నాల్గవ, ఇందు 434, స్టేట్ ఐదవ ర్యాంకులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అభినయకృష్ణ 465, డి.రాజు 465, సోని 464, నర్మద 462, తనూజ 462, భవాని 458, జాహ్నవి 457, హర్షిత్ 457 మార్కులు సాధించారు. సీఈసీలో చందు 463, హర్షిత 458 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ప్రశాంతి 988, అనుశ్రీ 983, బైపీసీలో ఎండీ.కౌసర్ 984, సుమయనూర్ 982, అరుణ 981, సీఈసీలో వర్ష 925, అయోషరూబిన్ 904, ఎంఈసీలో శశి 905 మార్కులు సాధించారు. స్టేట్ ర్యాంకులతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన్య సభ్యులు పూలబొకేతో అభినందించారు. వీరిని ప్రోత్సహించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, మధుసూదన్‌గుప్తాలతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులను డైరెక్టర్లు జగదీశ్వర్, వరప్రసాద్‌రావు, బి.నాగేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి అభినందించారు.

ఎర్రపెంటను దత్తత తీసుకున్న నైస్ సంస్థ

- ఐదేళ్లపాటు ప్రతీనెల రూ.3500లతో సరకుల పంపిణీ



చెంచులకు నిత్యావసర సరకులను పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

లింగాల, ఏప్రిల్ 24 : నాగరిక జీవనానికి దూరంగా అడవి తల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న చెంచు గిరిజనులకు అండగా నిలిచి, వారికి మౌలిక వసతులు కల్పించేందుకు గాను మండలంలోని ఎర్ర పెంటను దత్తత తీసుకుంటున్నట్లు నీడి ఇల్లిటరేట్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్(నైస్) సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి పూర్ణ చందర్‌రావు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం నల్లమల అటవీ ప్రాంతంలో గల ఎర్రపెంటలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న 100 చెంచు కుటుంబాలకు ఒక్కొకరికి రూ.3500విలువ గల నిత్యావసర సరకులను బుధవారం పంపిణీ చేశారు. సరకులతో పాటు, ఆరోగ్యాన్ని పెంపొందించుటకు మిల్లెట్స్ పౌడర్ కూడా అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ నల్లమల ఆటవీ ప్రాంతంలో జీవిస్తున్న చెంచు గిరిజనులు అన్ని రంగాల్లో రాణించే విధంగా తమ సంస్థ చేయూత అందిస్తుందని తెలిపారు. పెంటను అభివృద్ధి చేసేందుకు గాను తమ సంస్థతో పాటు, ఆదిత్య సంస్థ కూడా తమ వంతు సహకారాన్ని అందిస్తోందని చెప్పారు. అనంతరం 300 మందికి పౌష్టిక విలువలతో కూడిన భోజనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శ్రీధర్, ఆర్డీటీ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నేటితో నామినేషన్ల స్వీకరణకు గడువు ముగింపు

మహబూబ్‌నగర్(కలెక్టరేట్), ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి స్వీకరించనున్న నామినేషన్ల ప్రక్రియ గురువారం ముగియనుంది. ఒక్కో అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేయొచ్చు. ఈలోపు స్వీకరించిన నామినేషన్లను శుక్రవారం(ఈనెల 26న) ఉదయం 11 గంటలకు స్క్రూట్నీ చేయనున్నారు. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించి నోటీస్ బోర్డులో ఉంచనున్నారు.

ఏడుగురు అభ్యర్థులు తొమ్మిది సెట్లు

పాలమూరు పార్లమెంట్ స్థానానికి ఆరవ రోజైన బుధవారానికి ఏడుగురు అభ్యర్థులు తొమ్మిది సెట్లు నామినేషన్‌లను దాఖలు చేశారు. తెలంగాణ జాగిరి పార్టీ నుంచి ఎస్.నరేషరెడ్డి ఒక సెట్టు, అలాగే సోషయల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి బుయ్యఖరి రవీందర్ ఒక సెట్టు, ధర్మసమాజ్ పార్టీ నుంచి జి.రాకేష్ (మూడవ సారి) ఒక సెట్టు నామినేషన్ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థులు గోవిందమ్మ ఒక సెట్టు, బండ సత్యనారాయణ రెండు సెట్లు, వెంకటరమణ ఒక సెట్టు, కారుకొండ శ్రీనివాస్ రెండు సెట్టు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవినాయక్‌కు సమర్పించారు.

నాగర్‌కర్నూల్‌లో నాలుగు నామినేషన్లు దాఖలు



నాగర్‌కర్నూల్‌లో జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి ఒగ్గు వినయ్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్‌కర్నూల్ లోకసభ నియోజకవర్గ స్థానానికి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు వినయ్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు, ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థిగా విసనకర్ర అమరనాథ్ ఒక సెట్టు, ఇండిపెండెంట్ అభ్యర్థి గీత తన రెండవ సెట్ నామినేషన్ పత్రాలు, ఇండిపెండెంట్ అభ్యర్థి లంద భిక్షపతి తన రెండవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు జిల్లా రిటర్నింగ్ అధికారి తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 15మంది అభ్యర్థులు మొత్తం 23 నామినేషన్లు దాఖలు చేశారని ఆయన తెలిపారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటల వరకు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు ఉంటుందని తెలిపారు.

తగ్గని ఎండ వేడిమి

మహబూబ్‌నగర్/నారాయణపేట/నాగర్‌కర్నూల్ టౌన్/గద్వాల/వనపర్తి అర్బన్, ఏప్రిల్ 24 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎండల జోరు తగ్గడం లేదు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉక్కపోత, ఉబ్బరంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎండలకు ఎన్ని ప్రత్యామ్నాయాలు వినియోగిస్తున్నా ఎండ వేడిమికి తాళలేకపోతున్నారు.

జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్‌లో బుధవారం 43.5, వడ్డేపల్లిలో 43.4, అయిజ, కేటీదొడ్డి, గద్వాలలో 42.7, ఇటిక్యాలలో 42.6, రాజోలిలో 42.3, అలంపూర్‌లో 41.9, ఉండవెల్లిలో 41.7, మల్దకల్‌లో 41.6, మానవపాడులో 40.7, గట్టులో 39.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలో 42.8, కొల్లాపూర్‌లో 42.6, కల్వకుర్తిలో 42.4, అచ్చంపేటలో 42.3, పెద్దకొత్తపల్లిలో 42.1, చారకొండలో 49.1, తెల్కపల్లిలో 41.4, కోడేరులో 40.8, నాగర్‌కర్నూల్‌లో 40.7, పదరలో 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మహబూబ్‌నగర్ జిల్లాలోని గండీడ్, బాలానగర్ మండలాల్లో 42.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మిడ్జిల్‌లో 42, సీసీకుంటలో 41.8, అడ్డాకులలో 41.7, హన్వాడలో 41.2 డిగ్రీలు నమోదైంది. జడ్చర్లలో 40.9, మహబూబ్ నగర్‌లో 39.9, నవాబ్‌పేటలో 39 డిగ్రీలు నమోదైంది.

నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో 39 డిగ్రీలు, మక్తల్‌లో 39 డిగ్రీలు, నర్వ, కృష్ణలలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

వనపర్తి జిల్లాలో అత్యధికంగా పాన్‌గల్‌లో 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అమరచింత 42.3, పెబ్బేరు 42.2, కొత్తకోట 42.1, చిన్నంబావి 42.0, పెద్దమందడి 41.9, ఘణపూర్ 41.7, శ్రీరంగాపూర్, ఆత్మకూరు 41.6, వనపర్తి 41.3, మదనాపూర్ 40.8, గోపాల్‌పేట 40.7, వీపనగండ్ల 40.2, రేవల్లి 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

కోస్గిరూరల్, ఏప్రిల్ 24 : కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నారాయణపేట జిల్లా కోస్గి పరిధి గుండుమల్ మండలం భక్తిమళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోవిందమ్మ(19) ఇంటర్ పూర్తి చేసి ఇంట్లో ఉంటోంది. గోవిందమ్మ కడుపునొప్పితో బాధపడుతోంది. నొప్పి భరించలేని ఆమె బుధవారం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే కోస్గి ఆసుపత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గువ్వలదిన్నెలో చోరీ

- రూ.2.40లక్షల నగదు, తులంన్నర బంగారం అపహరణ

కేటీదొడ్డి, ఏప్రిల్ 24 : జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. గ్రామానికి చెందిన హన్మంతురెడ్డి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న రూ.2.40లక్షల నగదుతో పాటు, తులంన్నర బంగారం చోరీకి గురైనట్లు ఎస్సై తెలిపారు. ఘటనా స్థలాన్ని గద్వాల సీఐ భీంకుమార్‌తో కలిసి పరిశీలించామన్నారు. బాధితుడు హన్మంతురెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గద్వాలలోని వీరభద్రస్వామి దేవాలయంలో..

గద్వాల క్రైం, ఏప్రిల్ 24 : జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ సమీపంలో ఉన్న వీరభద్రస్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగిందని ఆలయ నిర్వాహకుడు రమేష్‌బాబు బుధవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి గుడి తలుపులు మూసి వెళ్లామని, బుధవారం ఉదయం దేవాలయంలోకి పూజల నిమిత్తం ప్రవేశించిన వెంటనే హుండీ పగులగొట్టబడి ఉందన్నారు. ఇటీవలే హుండీ లెక్కింపు జరిగిందని, ఈ దొంగతనంలో సుమారు రూ.13 వేలు పోయినట్లు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. చోరీ ఘటనపై వివరాలను సేకరిస్తున్నట్లు పట్టణ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. అయితే ఈ ఆలయంతో పాటు, మరో దేవాలయంలో కూడా చోరీ జరిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో..

- రెండు తులాల బంగారం, 90తులాల వెండి అపహరణ

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 24 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రెండు తులాల బంగారం గొలుసు, 90తులాల వెండి అపహరణకు గురైనట్లు ఎస్ఐ గోవర్ధన్ బుధవారం తెలిపారు. వివరాల ప్రకారం.. లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు విరగొట్టి లోపలికి ప్రవేశించి రెండు తులాల బంగారం గొలుసు, 90తులాల వెండి అపహరించుకుని వెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనపై ఆలయ అర్చకులు సుదర్శనాచార్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పశుగ్రాసం దగ్ధం

ఊర్కొండ, ఏప్రిల్ 24 : ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధమైన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాగూర్ తండాలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతులు శేఖర్‌నాయక్, పత్యానాయక్, శ్రీనునాయక్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. తండాలోని తమ వ్యవసాయ పొలంలో పశుగ్రాసాన్ని నిల్వ చేసుకున్నామన్నారు. బుధవారం తండాలో ఓ శుభకార్యం ఉండడంతో తామంతా ఇంట్లోనే ఉన్నామన్నారు. మధ్యాహ్నం సమయంలో గ్రాసం నుంచి మంటలు వస్తుండగా గమనించి ఘటనా స్థలానికి చేరుకున్నామన్నారు. సమీపంలోనే ఉన్న బోరుబావుల నుంచి నీటిని వెదజల్లినా అప్పటికే గ్రాసం మొత్తం తగులబడిపోయిందన్నారు. తమ పొలాల్లో పండిన గ్రాసంతో పాటు, పరిసర ప్రాంతాల నుంచి కొనుగోలు చేశామని బాధిత రైతులు పేర్కొన్నారు. పశుగ్రాసం దగ్ధంతో సుమారు రూ.రెండు లక్షలు ఆస్తి నష్టం జరిగిందని వారు వాపోయారు. ప్రభుత్వం సహాయమందించాలని తండావాసులు కోరారు.

ఇంటర్ ఫలితాల్లో నివేదిత కళాశాల ప్రభంజనం


రంషా ఖరీనా

రాచాల భార్గవి

నందిని

కొత్తకోట, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని నివేదిత జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో రంషా ఖరీనా (987), బైపీసీలో రాచాల భార్గవి (953), సీఈసీలో నందిని (911) మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో ఫాతిమాబేగం (483), బైపీసీలో శ్రీజ (411) , ఎంపీసీలో పావని (454) మార్కులు సాధించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్‌గౌడ్, కరస్పాండెంట్ రావుల యుగంధర్‌రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.

ప్రజలకు చేసిందేమీ లేదు

- కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ నాయకులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 24: పదేళ్ల నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేద ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ నాయకులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు నివాసంలో వారు విలేకరులతో మాట్లాడుతూ అన్నదమ్ముళ్ల కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతూ రాజకీయంగా లబ్ధిపొందడం తప్ప దేశం కోసం ఒరగబెట్టింది శూన్యమేనన్నారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను అమాంతం పెంచి పేదప్రజల నడ్డి విరిచారని బీజేపీపై మండిపడ్డారు. నిరుద్యోగ సమస్యలను విపరీతంగా పెంచడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పనలో చిత్తశుద్ధి లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటేనని, వారి జెండాలు వేరైనా అజెండాలు ఒక్కటేనన్నారు. ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ నాయకులు లతీఫ్, అస్లాం, మన్సూర్ అలీ, జహంగీర్, నబీల్, సోఫీ, షోయబ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

కొత్తకోట, ఏప్రిల్ 24 : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అందుతాయని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. బుధవారం ఆ పార్టీ నాయకులు పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రచారంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, గొల్లబాబు, డాక్టర్ పీజే. బాబు, కృష్ణారెడ్డి, బోయోజ్, శ్రీనివాస్‌రెడ్డి, బాలనారాయణ, మిషేక్, నరేందర్‌రెడ్డి, జేసీబీరాము, లతీఫ్, రాంమోహన్‌రెడ్డి, ఏజాజ్, బాలకృష్ణ, యాదయ్య సాగర్, మోహన్‌రెడ్డి, క్రాంతి కుమార్, ముస్తఫా, శంకర్, సయ్యద్‌లాల్, భాస్కర్, సుజ్ఞానం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరస్పర దాడుల ఘటనలో కేసుల నమోదు

- విచారణ చేపట్టిన సీఐ, ఎస్ఐలు


వివరాలు సేకరిస్తున్న సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్

ఆత్మకూరు,ఏప్రిల్24: ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన యువకులు పరస్పర దాడులకు పాల్పడి కేసులు నమోదైన సంఘటన తెలిసిందే. అందులో భాగంగా బుధవారం బీసీ కాలనీలో సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్‌లు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం మూడు రోజుల క్రితం కాలనీకి చెందిన రేవల్లి శ్రీనివాస్, అదే కాలనీకి చెందిన గడ్డమీద శ్రీనివాస్ అనే వ్యక్తులు వ్యక్తిగత కారణాలతో దాడులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో కులం పేరుతో దూషించారని రేవల్లి శ్రీనివాస్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ క్రమంలో 20 మంది వ్యక్తులతో కలిసి రేవల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి తమపై దాడికి పాల్పడి ఇనుపరాడుతో తలపై కొట్టడంతో తలకు 8 కుట్లు పడ్డాయని కేసులు నమోదు చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం కాలనీలో పర్యటించి కాలనీవాసుల వివరాలు సేకరించామని ఈ విషయం పై డీఎస్పీ విచారణ చేయనున్నారు. ఆయన విచారణ అనంతరం పూర్తి వివరాలను తెలియపరుస్తామని ఎస్ఐ నరేందర్ తెలిపారు.

ఐపీఎల్ టికెట్ల కుంభకోణంపై విచారణ జరిపించాలి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్

అమరచింత, ఏప్రిల్ 24: ఐపీఎల్ మ్యాచ్ టికెట్ల కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేసే దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింతలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు గతంలో టికెట్ల అమ్మకంలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ సందర్భంగా 36వేల టికెట్లను నిమిషాల్లో ఎలా అమ్ముడుపోతాయని ఆయన ప్రశ్నించారు. ఐపీఎల్ క్రికెట్ టికెట్ విక్రయాలలో జరిగిన అవినీతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావే శంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అనురాగ్, రోహిత్, మార్టిన్, చేతన్ ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

చిన్నంబావి ఏప్రిల్ 24: మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు కృష్ణ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్పందించి రూ. 2,50,000 ఎల్‌వోసీని మంజూరు చేయించారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు సత్య నారాయణ సతీమణి పద్మమ్మకు ఎల్‌వోసీని అందజేశారు.

చెరువులో నీరు తగ్గడంతో చేపలు మృతి

చిన్నంబావి, ఏప్రిల్24: మండల పరిధిలోని బెక్కెం గ్రామంలోని చెరువులో నీరు తగ్గడంతో చేపలు మృతి చెందాయి. దాంతో రూ. లక్ష విలువ చేసే చేపలు మృతి చెందాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

చింతల మునిరంగ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


కృష్ణానది నుంచి భజన, కీర్తనలతో స్వామి వారిని తీసుకొస్తున్న భక్తులు

అమరచింత, ఏప్రిల్24: కొలిచిన వారికి కొంగుబంగారం అన్న విధంగా చింతల ముని రంగస్వామి బ్రహ్మోత్సవాలు వేలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అమరచింత మండలం నందిమల్ల గ్రామంలోని గుట్టపై వెలసిన మహిమాన్విత క్షేత్రం చింతల మునిరంగస్వామి ఆలయం అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రతి ఏడాది ఉగాది తరువాత స్వస్తిశ్రీ క్రోధి సంవత్సర చైత్య శుక్ర పౌర్ణమి నుంచి చైత్ర శుక్ర విదియ వరకు శ్రీశ్రీ చింతల ముని రంగ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాలు మొదటి ఘట్టమైన కృష్ణానది తీర్థవళి కార్యక్రమాన్ని బుధవారం నిర్వాహకులు, భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సేవా, ఆరాధన, అర్చన, రాత్రి 11:15 నిమిషాలకు ప్రభాతోత్సవ కార్యక్రమం, గురువారం స్వామివారి సేవా కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, రాత్రి 1:20 నిమిషాలకు రథోత్సవం, పల్లకీ సేవ గ్రామంలోని పురవీధుల గుండా నుంచి దశమి కట్ట వరకు ఉంటుంది. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, ఆరాధనలు, మరుపూజ తదితర కార్యక్రమాలు ఉంటాయి. అలాగే ఈనెల 27 నుంచి రెండు రోజుల పాటు రాష్ట్రస్థాయి వృషభరాజుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే పాలన

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి
- ఖిల్లాఘణపురం క్యాంపు కార్యాలయం ప్రారంభం


క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 24: ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే పాలన అందించాలనే సంకల్పంతో వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే క్యాంపు బ్రాంచ్ కార్యాలయాలు రాబోయే రోజుల్లో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు బ్రాంచ్ కార్యాలయంలో పూజలు ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తనను కలిసేందుకు ఇబ్బందులు పడుతూ నియోజకవర్గ కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా వారంలో ఒక రోజు మండలంలోని బ్రాంచ్ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజల చెంతకే పాలన అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందన్నారు. బ్రాంచ్ కార్యాలయాల్లో కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పత్రాలను ప్రజలు అందజేయడానికి అందుబాటులో ఉండటానికి కార్యాలయంలో ఒక ఉద్యోగిని నియమిస్తామని, కంప్యూటర్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వసాయం కోసం పత్రాలను అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య , జడ్పీటీసీ మాజీ సభ్యుడు తినేటి రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురళీధర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, ఓమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు గంజాయి రమేష్, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మర్యాద రామకృష్ణారెడ్డి, నరేందర్ గౌడ్, సొన్నతి రమేష్, ప్రకాష్, కృష్ణయ్య యాదవ్, మునగాల బాబు, నరసింహారెడ్డి, లింగస్వామి, దేవుజా, రవి నాయక్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

- మే డే ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్

ఖిల్లాఘణపురం, ఏప్రిల్24: కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య రంగంలో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ విభాగాల సిబ్బంది, శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ కార్మికులను బేషరతుగా ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయాలన్నారు. కరోనా కాలంలో వైద్య రంగ సిబ్బంది చేసిన సేవలు గుర్తు చేశారు. సమాజంలో సంపూర్ణ ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న వైద్య సిబ్బందిని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. కార్మికుల వేతనాలు సకాలంలో రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. ప్రతీనెల విధిగా కార్మికులకు వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు రంగన్న, ఆసుపత్రి కార్మికులు భీమ య్య, నాగన్న, మునీంద్ర, సాయికృష్ణ, భాస్కర్, సంగీత, పద్మ, ప్రియాంక పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సమ్మె తప్పదు

వనపర్తి వైద్యవిభాగం: ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషంట్‌కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకపోతే సమ్మె తప్పదని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ హెచ్చరిం చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి ఆవరణంలో కార్మికులు భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు సకాలంలో వేతనాలు అందించడంలో ఆంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారని, ఇప్పటికే పెండింగ్ వేతనాలు చెల్లించాలని అనేక సార్లు మొరపెట్టుకున్న ఇప్పుడు, అప్పుడు అంటూ దొంక తిరుగుడు సమాధానాలు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఆస్పత్రి కార్మికులకు మార్చి నెల వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిందని, అయినా కార్మికులకు మాత్రం సకాలంలో వేతనాలు అందడం లేదన్నారు. అంతేకాకుండా ఒక నిర్దిష్టమైన తేదీకి వేతనాలు అందకపోవడంతో కార్మికులు ఈఎంఐలు, ఇంటి అద్దెలు, పొదుపు సంఘాల అప్పులు, ఇంటి ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతు అగౌరపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించి, నిర్దిష్ట తేదీకి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు పదిరోజుల్లో వేతనాలు అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు వై రంగయ్య, గంధం శ్రీను, నరసింహ, రాజేష్, దర్గస్వామి, కుమార్, అంజనేయులు, శ్రీకాంత్, ప్రశాంత్, కవితరాణి, మంజుల, రాహేలమ్మ, శకుంతల, రాములమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

‘రేపు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పర్యటనను విజయవంతం చేయాలి’

పాన్‌గల్, ఏప్రిల్ 24: మండలంలో ఈ నెల 26న శుక్రవారం బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పర్యటనను విజయవంతం చేయాలని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ కొల్లాపూర్ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జి అంజనేయులుగౌడ్, ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశం రోడ్ షో ఉంటుందన్నారు.

కార్యక్రమానికి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బను నివారించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్


పీహెచ్‌సీ వైద్యులతో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

వనపర్తి వైద్యవిభాగం, ఏప్రిల్ 24: వేసవిలో వడదెబ్బను నివారించేందుకు అన్ని పీహెచ్‌సీల్లో తగిన జాగ్రత చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గల డీఎంహెచ్‌వో చాంబర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుంటూ పీహెచ్‌సీలకు వచ్చే ప్రతీ పేషంట్‌కు తగిన గౌరవం ఇవ్వాలన్నారు. రోగులకు ఆరోగ్య సమస్యల పరిష్కారం చూపించి మనోధైర్యం కల్పించాలన్నారు. అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, పీహెచ్‌సీలలో అమలు చేస్తున్న ఆరోగ్య సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. వడదెబ్బ నివారణ కోసం పీహెచ్‌సీలలో తగిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఓపీడీ, ఐపీడీ సేవలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, హిమోగ్లోబిన్ పెంచడానికి ఏఎన్‌సీలకు సేంద్రియ పద్ధతిలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి డాక్టర్ శ్రీనివాసులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో అధికారుల తనిఖీలు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా,ఏప్రిల్ 24: జిల్లా కేంద్రంలోని పలు మద్యం దుకాణాల్లో బుధవారం జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. వైన్ షాపులతో పాటు వాటికి అనుబంధంగా ఉన్న వాటర్ బాటిల్స్ అమ్మే దుకాణాల్లో కూడా తనిఖీలు చేశారు. వాటర్ బాటిళ్లను అధిక ధరలకు విక్రయించిన ఐదు దుకాణాలపై కేసులు నమోదు చేసి పెనాల్టీలు విధించామని సత్యనారాయణ తెలిపారు.

కరీంనగర్‌లో కొత్తకోట మహిళ ఆత్మహత్య


సుధారాణి

కొత్తకోట, ఏప్రిల్ 24 : పట్టణానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకురాలు సుధా రాణి (48) కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్నారు. సుధారాణి కూతురు ఎంబీబీఎస్ అభ్యసిస్తున్నందున భర్త మధుసూదన్‌రెడ్డితో కలిసి అద్దె ఇంట్లో రెండేళ్లుగా కరీంనగర్‌లో ఉంటున్నారు. బుధవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో అంబులెన్స్‌లో కొత్తకోటకు శవాన్ని తీసుకొచ్చారు. పలువురు నాయకులు సుధారాణికి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 58 శాతం ఉత్తీర్ణత

- జిల్లాలో బాలికలదే పైచేయి


మొబైల్ ఫోన్లో ఫలితాలు చూసుకుంటున్న విద్యార్థినులు

వనపర్తి రూరల్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా ఫలితాల్లో వనపర్తి జిల్లా మొత్తంగా 58శాతం ఉత్తీర్ణత సాధించారు. బుధవారం ప్రభుత్వం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలను విడుదల చేసింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 2698మంది బాలురు పరీక్షలు రాయగా 1155 మంది ఉత్తీర్ణత (42.81శాతం) సాధించారు. 2760 మంది బాలికలు పరీక్షలు రాయగా 1726 మంది ఉత్తీర్ణత (62.54) సాధించారు. ఒకేషనల్‌లో 507 మంది బాలురు పరీక్షలు రాయగా 155 మంది ఉత్తీర్ణత (30.57) సాధించారు. 616 మంది బాలికలు పరీక్షలు రాయగా 440మంది ఉత్తీర్ణత (71.43) సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఒకేషనల్, జనరల్ కలిపి 12474 విద్యార్థులు పరీక్షలు రాయగా 7294 మంది ఉత్తీర్ణత (58శాతం) సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 2373 మంది బాలురు పరీక్ష రాయగా 1354మంది ఉత్తీర్ణత (56.99) సాధించారు. అలాగే బాలికలు 2512మంది పరీక్ష రాయగా 1811మంది (72.09) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 4885మంది విద్యార్థులు పరీక్ష రాయగా 3165 (64.75)ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ బాలురు 446మంది పరీక్ష రాయగా 212మంది (47.53) ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 559మంది పరీక్షలు రాయగా 441మంది (78.89) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1005మందికి గాను 653మంది (64.98) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర స్థాయిలో 20వ స్థానానికి చేరుకున్నారు. మొత్తంగా బాలికలదే పై చేయిగా నిలిచారు. పరీక్షా ఫలితాలు వెలువడడంతో విద్యార్థులు ఇంటర్నెట్ కేంద్రాల చుట్టు, మొబైల్ ఫోన్‌లో గుంపులు గుంపులుగా కలిసిఫలితాలను చూసుకుంటూ సంబరపడితే మరికొంతమంది విద్యా ర్థులు నిరాశకు గురయ్యారు.

● **పాన్‌గల్:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 97శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి బుధవారం తెలిపారు. ఇంటర్మీ డియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జమ్మాపూర్‌కు చెందిన ఆర్.నరేష్ 930, బైపీసీ విభాగంలో గోపాల్‌పూర్ తండాకు చెందిన ఎం.అంజలి 900, సీఈసీలో కదిరేపాడు చెందిన కె.తేజ 929, హెచ్‌ఈసీలో కేతేపల్లి చెందిన జి.జి కల్పన 836 మార్కులు సాధించి కళాశాల టాపర్లు గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ కనబ రిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

● **పెబ్బేరు:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పెబ్బేరు ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హిమజ (980), బైపీసీలో రేణుక (981), ఎంఈసీలో విజయలక్ష్మి (895), సీఈసీ ఓ నాగజ్యోతి (913) మార్కులతో ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో శ్రీజ (462), బైపీసీలో కళ్యాణి (430) , ఎంఈసీలో కవిత (478), సీఈసీలో హేమలత (391) మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

● **ఖిల్లాఘణపురం:** ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని దొంతికుంట తండా టీఎస్ మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం ప్రకటించిన మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మౌనిక (463), బైపీసీలో జగదీశ్వరి (416), సీఈసీలో శరణ్య, స్పందన (461) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో వైష్ణవి (953), ఎంపీసీలో విజయ్ కుమార్ (910), మార్కులు సాధించారని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాఘవేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల్లో మొదటి సంవత్సరం 46శాతం, ద్వితీయ సంవత్సరం 45శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఈసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో అనిత 400 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాధ తెలిపారు.

టెక్స్ టైల్స్ డిప్లొమా కోర్సుకు దరఖాస్తు చేసుకోండి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఏప్రిల్24: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, ఒడిశాలో టెక్స్ టైల్స్ డిప్లొమా కోర్సు చదవడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వనపర్తి, జోగులాంబ , గద్వాల చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ వారికి తొమ్మిది సీట్లు కేటాయించారన్నారు. అందులో ఒక సీటు ఈడబ్ల్యూఎస్ వారికి కల్పించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులైతే 15 నుంచి 25ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు జూన్ 10వ తేదీ లోపు తమ దరఖాస్తులను ది ప్రిన్సిపాల్ ఎస్‌పీకేఎం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి, 524132 చిరునామాకు పంపించాలని ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాలకు జోగులాంబ గద్వాల జిల్లాలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్, ఏప్రిల్ 24: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచు ఆది చంద్రయ్య తండ్రి బాలయ్య పది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం వారి గృహంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి భార్య ఎల్లమ్మకు రూ. పదివేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించినలో వారిలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సురేష్ రావు, యాదగిరి, ఆది హనుమంతు తదితరులున్నారు.

బాల బాలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

మదనాపురం, ఏప్రిల్ 24: బాలబాలికలపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని శంకరంపేట గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్య వివాహం చేసినట్లయితే జైలుతో పాటు జరిమానా విధిస్తారన్నారు. ఇంట్లో అమ్మాయిలు ఒంటరిగా ఉన్నప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వేసవికాలంలో అబ్బాయిలు చెడు వ్యసనాలకు దురలవాట్లకు గురికాకుండా చూడాలని కోరారు.

సమయపాలన పాటించని ఉద్యోగులు

గోపాల్‌పేట, ఏప్రిల్24: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. బుధవారం పదిన్నర కావచ్చినా మండల పరిషత్ కార్యాలయం ప్రధాన తలుపులు తెరవకపోవడం గమనార్హం. కనీసం కార్యాలయం అటెండర్ కూడా సమయపాలన పాటించలేదు. 10:30 దాటిన తరువాత ఒక్కొక్కరుగా సిబ్బంది కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ఎంపీడీవో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కార్యాలయంలో పని చేసే ఎంపీడీవో, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఎంపీడీవో శంకర్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ స్పందించలేదు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజలు


అయ్యవారిపల్లి గ్రామంలో పూజలు చేస్తున్న అర్చకుడు, గ్రామ పెద్దలు

పెబ్బేరురూరల్, ఏప్రిల్ 24: మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యా యి. ఈనెల 26న ధ్వజస్తంభ ప్రతిష్ఠ, నవగ్రహ పూజ, నాగదేవతల విగ్రహాల ప్రతిష్ఠ ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదే రోజు సీతారామ కల్యాణం, తదితర పూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గురువారం ప్రాతః కాలపూజలు, నవగ్రహ హోమం, ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు.

మందు బాబుల వీరంగం

రేవల్లి, ఏప్రిల్ 24: మండల పరిధిలోని కేశంపేట పల్లె దవాఖానలో దగ్గర మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. దవాఖాన కిటికీలు, తలుపులను విరగొట్టారు. మందు సీసాలను పగులగొట్టారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను చింపివేశారు. రాత్రి అయితే ఇటువైపు ఎవరు రావడం లేదని దానితో వారి ఆకతాయిల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

బోరుకు మరమత్తు చేయించాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 24: పట్టణంలోని ఇందిరా కాలనీ ఐదవవార్డులో ఉన్న మంచినీటి బోరును మరమతు చేయించాలని హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జీటీ శ్యాం బుధవారం డిమాండ్ చేశారు. ఐదవ వార్డులోని దేవుని అంజనమ్మ ఇంటి పక్కనున్న మంచినీరు బోరు మరమ్మతులకు గురైందని, మునిసిపల్ ఏఈ, కమిషనర్‌లకు తెలియజేసేందుకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. కాలనీ వాసులు తీవ్ర నీటి ఇక్కట్లకు గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కావడంతో ప్రజలు నీటికోసం నానా అవస్థలు పడుతున్నారని, ఇలాంటి సందర్భంలో నీరు పుష్కలంగా ఉన్న బోరును రిపేర్ చేయించడంలో మునిసిపల్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే మరమ్మతులు చేసి ప్రజల దాహార్తి తీర్చాలని కోరారు.

‘బీడీ కార్మికులకు రూ. 350 కూలి ఇవ్వాలి’

అమరచింత, ఏప్రిల్ 24: దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్న బీడీ కార్మికులకు వెయ్యి బీడీకి రూ. 350 కూలి ఇవ్వాలని వామపక్ష బీడీ కార్మిక సంఘం నాయకులు ఎస్సీ శ్యాంసుందర్ , బుచ్చన్న , సామేలు కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నూతన వేతన ఒప్పంద ప్రకారం బీజేపీ యజమానులు స్పందించి 1000 బీడీకి 350 రూపాయలు ఇస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన చర్చలు వాయిదా పడడంతో ఈ నెల 29న జరిగే చర్చల్లో యజమానులు సానుకూలంగా స్పందించి కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని వారు కోరారు. పెరిగిన ధరలు కార్మికుల పరిస్థితిని అనుగుణంగా యజమానులు తమ డిమాండ్ల సాధనకు కృషి చేయాలని వారు కోరారు.